# హెబ్రీయులకు వ్రాసిన పత్రిక

ఈ పత్రిక రచయిత ఎవరైనది ఖచ్చితంగా నిర్ధారించబడలేదు. కాని పత్రికలోని భాషా శైలినిబట్టి ఈ పత్రికను అపొస్తలుడైన పౌలే వ్రాసియుండవచ్చని అనేకుల అభిప్రాయం. అయితే కొంతమంది విమర్శకులు, ఈ పత్రికను బర్నబా లేదా, తిమోతి లేదా అకుల, ప్రిస్కిల్ల లేదా తీతు, మార్కు, సీల, లూకా, క్లెమెంత్ అను వారిలో ఎవరో ఒకరు వ్రాసియుండవచ్చునని వాదన. ఈ పత్రికను యూదా క్రైస్తవ సంఘముల కొరకు, యూదా మతము కంటే క్రీస్తు మతమే సర్వోన్నతమైనదనియు, తిరిగి మోషే ధర్మశాస్త్రమునకు మ్రొగ్గుచూపుచున్న క్రైస్తవ మతస్థులకు క్రీస్తే నిజమైన మెస్సీయా అని తెలిపి వారి విశ్వాసమును దృఢపరచుటకు రచయిత ఈ పత్రికను వ్రాసియుండెను. ఈ పత్రిక ఎక్కడ వ్రాయబడెనో ఖచ్చితముగా తెలియదు గాని, ఇటలీనుండాగానీ రోమానుండాగాని క్రీ.శ 65-69 మధ్యకాలంలో వ్రాయబడియుండవచ్చు.

### హెబ్రీయులకు వ్రాసిన పత్రిక–అనుక్రమణిక

| అధ్యా. వచ | పాఠ్య సారాంశము |
|---|---|
| 1:1-3 | ఉపోద్ఘాతము |
| 1:4-14 | దేవుని కుమారుడు దూతలకంటె శ్రేష్ఠుడు |
| 2:1-4 | క్రీస్తు అన్ని విషయములలోను శ్రేష్ఠుడు |
| 2:5-9 | దూతలకంటె కొంచెము తక్కువవాడుగా చేయబడిన యేసు |
| 2:10-13 | –"ఇదిగో నేనును దేవుడు నాకిచ్చిన పిల్లలును" |
| 2:14-18 | అబ్రాహాము సంతాన స్వభావమును ధరించుకొనియున్నాడు |
| 3:1-6 | క్రీస్తు మోషే కంటె శ్రేష్ఠుడు |
| 3:14-19 | అంతము మట్టుకు ఉండవలసిన విశ్వాసము |
| 4:1-10 | ప్రధాన యాజకుడైన క్రీస్తు–ఆయన అహరోను కంటె శ్రేష్ఠుడు |
| 4:11-16 | యేసు అను గొప్ప ప్రధానయాజకుడు మనకున్నాడు |
| 5:11-14 | మీరు వినుటకు మందులైనందున వాటిని విశదపరచుట కష్టము |
| 6:1-8 | మన నిరీక్షణను సిద్ధపరచు దేవుని వాక్యములు |
| 6:9-20 | ప్రధానయాజకుడైన యేసు ముందుగా మన పక్షమున ప్రవేశించెను |
| 7:1-10 | మెల్కీసెదెకు వంటి ప్రధానయాజకుడైన క్రీస్తు |
| 7:11-28 | నీవు నిరంతరము మెల్కీసెదెకు క్రమము చొప్పున యాజకుడవై యున్నావు |
| 8:1-6 | యూదుల యాజకత్వము కంటె క్రీస్తు యాజకత్వము శ్రేష్ఠము |
| 8:7-13 | నేను క్రొత్త నిబంధన చేయుదును. |
| 9:1-5 | పాత నిబంధనలోని పరిశుద్ధ స్థలము క్రొత్త నిబంధన సూచనయై యున్నది |
| 9:6-22 | క్రీస్తు బల్యర్పణము యొక్క పరిశుద్ధ పరచు శక్తి |
| 9:23-28 | క్రీస్తు బల్యర్పణ అసమానత్వము |

10:1-18 ఎడ్లయొక్కయు మేకలయొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము

10:19-39 ధైర్యముతో కొనసాగించుకొనుట కొరకైన హెచ్చరికలు

11:1-40 విశ్వాస – వీరులు

12:1-17 విశ్వాసమునకు కర్తయైన క్రీస్తు

12:18-29 ఇహలోక సీయోనుకును పరలోక సీయోనుకును గల తారతమ్యము

13:1-15 నాయకుల యెడల భక్తి

13:16-25 వీడ్కోలు సందేశములు

# హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 1వ అధ్యాయము

### శుభవచనములు

పూర్వకాలమందు నానాసమయములలోను నానావిధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో
మాటలాడిన దేవుడు 2 ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ
కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను. 3
ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును, ఆయన తత్వముయొక్క మూర్తిమంతమునై యుండుచు తన
మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచు,

### దేవుని కుమారుడు దూతలకంటె శ్రేష్ఠుడు

4 పాపముల విషయములో శుద్ధీకరణము తానే చేసి, దేవదూతలకంటె ఎంత శ్రేష్ఠమైన నామము
పొందెనో వారికంటె అంత శ్రేష్ఠుడై, ఉన్నత లోకమందు మహామహుడగు దేవుని కుడిపార్శ్వమున
కూర్చుండెను. 5 ఏలయనగా – “నీవు నాకుమారుడవు, నేను నేడు నిన్ను కనియున్నాము” అనియు,
ఇదియుగాక,–నేను ఆయనకు తండ్రినై యుందును, ఆయన నాకు కుమారుడైయుండును” అనియు ఆ
దూతలలో ఎవనితోనైన ఎప్పుడైనను చెప్పెనా ? 6 మరియు ఆయన భూలోకమునకు ఆదిసంభూతుని మరల
రప్పించినప్పుడు దేవుని దూతలందరు ఆయనకు నమస్కారము చేయవలెనని చెప్పుచున్నాడు– 7 తన
దూతలను వాయువులుగాను, తన సేవకులను 8 అగ్ని జ్వాలలుగాను చేసికొనువాడు అని తన
దూతలనుగూర్చి చెప్పుచున్నాడు గాని, తన కుమారునిగూర్చియైతే– దేవా, నీ సింహాసనము నిరంతరము
నిలుచునది, నీ రాజదండము న్యాయార్థమయినది. 9 నీవు నీతిని ప్రేమించితివి దుర్నీతిని ద్వేషించితివి,
అందుచేత దేవుడు నీ దేవుడు నీ తోడివారికంటే నిన్ను హెచ్చించునట్లుగా ఆనందతైలముతో అభిషేకించెను 10
మరియు – ప్రభువా, నీవు ఆదియందు భూమికి పునాది వేసితివి. ఆకాశములు కూడ నీ చేతిపనులే. 11 అవి
నశించును గాని నీవు నిలిచియుందువు. అవన్నియు వస్త్రమువలె పాతగిలును 12 ఉత్తరీయమువలె వాటిని
మడిచివేతువు. అవి వస్త్రమువలె మార్చబడును గాని నీవు ఏకరీతిగానే యున్నావు. నీ సంవత్సరములు తరుగవు
అని చెప్పుచున్నాడు. 13 అయితే– నేను నీ శత్రువులను నీ పాదములకు పాదపీఠముగా చేయువరకు నా
కుడిపార్శ్వమును కూర్చుండుము అని దూతలలో ఎవనిని గూర్చియైన ఎప్పుడైనను చెప్పెనా ? 14 వీరందరు
రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారికి పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా ?